ప్రెస్ రిలీజ్ తేది.09-09-2020

పేషెంట్‌లకు అందించే వైద్య సేవల పట్ల ప్రభుత్వ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ల గైనకాలజిస్టులు, వైద్య సిబ్బంది తీసుకునే నిర్ణయాలపై స్పష్టమైన అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ .శరత్ అన్నారు.

బుధవారం నాడు కామారెడ్డి జిల్లా కలెక్టరు, నిజామాబాదు జిల్లా కలెక్టరు నారాయణ రెడ్డి, నిర్మల్ జిల్లా కలెక్టరు ముషారఫ్ అలీ, కామారెడ్డి, బాన్సువాడ, నిర్మల్, బోధన్ ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు, గైనకాలజిస్ట్ హెచ్ఓడి డాక్టర్ నీలిమ, డాక్టర్లతో జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ మాట్లాడుతూ, బాన్సువాడ, కామారెడ్డి, నిర్మల్, బోధన్ ప్రభుత్వ ఆసుపత్రుల నుండి నిజామాబాదు ప్రభుత్వ బోధనా ఆసుపత్రికి పేషెంట్‌లను రిఫర్ చేస్తున్నందున పేషెంట్‌ల అనారోగ్య పరిస్థితులు, ఏ కేసు రిఫర్ చేయాలి, ఏ కేసు రిఫర్ చేయవద్దు అనే విషయాలపై నిర్ణయం తీసుకునేందుకు వైద్య సిబ్బందికి ఈ వారం చివరిలోగా ముందస్తు ఓరియంటేషన్ అందించాలని సూచించారు.

టెలికాన్ఫరెన్స్‌లో పేషెంట్‌లకు అందిసున్న సేవలపై సమీక్షించడం జరిగింది .

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కోఆర్డినేటరు డాక్టర్ అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

=======================================

జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారి ద్వారా జారీ చేయబడినది.